ఈనాడు

Date: 10/01/23

# ఏప్రిల్‌లోగా మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ పూర్తి

## మేయర్ గద్వాల విజయలక్ష్మి



నాంపల్లిలో పార్కింగ్ కాంప్లెక్స్ పనుల గురించి మేయర్‌కు వివరిస్తున్న అధికారులు

నాంపల్లి, న్యూస్‌టుడే: పార్కింగ్ సమస్యలను నివారించేందుకు హెచ్.ఎం.ఆర్ సహకారంతో నగరంలో అధునాతన మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాన్ని చేపట్టినట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇప్పటికే నాంపల్లిలో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని, త్వరలోనే నగరంలోని అమీర్‌పేట్, మియాపూర్, శేరిలింగంపల్లి, బంజారాహిల్స్ వంటి ట్రాఫిక్ రద్దీ ప్రదేశాలలో కూడా అధునాతన మల్టీలెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. నాంపల్లి చౌరస్తాలో చేనేత భవన్ పక్కనే హెచ్.ఎం.ఆర్ ఆధ్వర్యంలో అధునాతనంగా నిర్మిస్తున్న మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను సోమవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ నాయక్ సాగర్, ప్రాజెక్ట్ డిజైనర్ ఉమాచంద్ర, ఇంజినీర్ శ్రీరాయి వెంకట్ తదితరుల బృందం కూడా మేయర్ వెంట ఉంది. మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేసి, రాబోయే ఏప్రిల్ నాటికి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఇందులో 10 అంతస్తులు వాహనాల పార్కింగ్ కోసం మిగిలిన 5 ఫ్లోర్‌లను కమర్షియల్‌గా వినియోగించనున్నట్లు తెలిపారు. హెచ్.ఎం.ఆర్ సంస్థ జి.ఎమ్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మానవ ప్రమేయం లేకుండా సెన్సార్ ద్వారా వాహన ప్లేట్ ఆధారంగా పార్కింగ్ ఉంటుందన్నారు. 2018లో కాంప్లెక్స్ అంచనా వ్యయం రూ.50 కోట్లు ఉండగా నేడు రూ.70 కోట్లకుచేరిందన్నారు.